కవిరాజ్ ఎస్. ఎస్. సేన్ వారి
సిద్ధమకరధ్వజ
శరీరములోని అన్ని కలిమి లోపాలకు, మందులకు,
అనుభవములో ఉన్నవి పరీక్షించినది.
కవిరాజ్ ఎస్. ఎస్. సేన్ & కంపెనీ,
ప్రైవేట్ లిమిటెడ్.
18/1, 19, లోయర్ సర్క్యులర్ రోడ్,
కలకత్తా-1.

Regd. No. M. 1118.

సంపుటం 48 సంచిక 176

# ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

301408

రిన్‌తాన్
తాంబూల మాత్రలు
RINTAN
పడిశము, కఫము, అజీర్ణము, వీనిని హరించు, శ్రేష్ఠమైన సువాసన గలవి
యూనివర్సల్ కెమికల్ ఇండస్ట్రీస్, మదరాస్-7.

బుధవారం 27-9-1961 ★★★ THE ANDHRA PATRIKA · MADRAS 6 పుటలు 7 నయాపైసలు

# దేశమంతటా చక్కెర ఉత్పత్తి తగ్గించాలని కేంద్రప్రభుత్వ ఆలోచన

## పిక్రయానికి దారిలేక సరుకు విపరీతంగా నిల్వఉన్న ఫలితం

పాట్నా, సెప్టెంబరు 26:

వచ్చే సవంబరునుంచి ప్రారంభమయ్యే చెరుకు ఆడేతరుణములో పంచదార ఉత్పత్తిని పరిమితంచేయాలని భారతప్రభుత్వమువారు ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. పంచదార విపరీతముగా వుత్పత్తి అవుతూ సరుకు నిల్వవుండిపోతున్నందున ఈ ఆలోచన ఏర్పడింది.

ఈ తగ్గింపు, పంచదార వుత్పత్తిచేసే రాష్ట్రాలన్నింటిలో దామాషాను వుండగలదనికూడా తెలుస్తోంది.

దేశములోకల్లా పంచదార వుత్పత్తిలో తృతీయ స్థానములో వున్న బీహారులోని చెరుకు వుత్పత్తిదార్ల ప్రతినిధులు ఇవాళ ఉదయం ఈపండగ్రామములో ముఖ్యమంత్రి పండిట్ బినోదానంద్ ఝూను కలుసుకొని పంచదార వుత్పత్తి తగ్గింపును బీహారుకు వర్తింపచేయవలదని కోరారు. తగ్గింపు వలన చెరుకువుత్పత్తిదారు దెబ్బ తినడమేగాక, రాష్ట్రంలోని 28 పంచదార మిల్లులలో అధికోత్పత్తి మాట అల్లావుంచి, ద్వితీయప్రణాళిక లక్ష్యములు కూలుసు లక్ష్యలటన్నులుకూడా వుత్పత్తి గాదనే ఉద్దేశ్యముతో కీరు వుత్పత్తి తగ్గింపుకు వ్యతిరేకించారు.

బీహారులో సాలీనా సుమారు పంచదార వుత్పత్తి మూడులక్షల టన్నుల చొలుకువుంది.

### పంచదార వుత్పత్తి

కలకత్తా, సెప్టెంబరు 26: 1960-61లో ఆగస్టు 31 వరకు 29,61,000 టన్నుల పంచదార వుత్పత్తి అయింది. నిరుడు ఇదేకాలములో 24,09,000 టన్నుల పంచదార తయారైంది.

గత ఆగస్టులో పాక్టరీలు నుండి 1.81,000 టన్నుల పంచదార విడుదలైతే ఈసంవత్సరం ఆగస్టులో 2,81,000 టన్నులు విడుదల అయింది. ఆగస్టు 31 వ తేదీవరకు మొత్తము 18,54,000 టన్నుల పంచదార రవాణా అయినట్లు పంచదారి మిల్లుల సంఘంవారి ద్వారా తెలుస్తున్నది. ఆగస్టు 31 నాటికి స్టాక్ కీలవద్ద 16,57,000 టన్నుల పంచదారి నిల్వవుంది. నిరుడు ఇదే సమయంలో నిల్వ 8,87,000 టన్నులు.

## స్కిన్నర్ అరెస్టు

### విమానంలో అమెరికాకు పంపివేత

హైదరాబాదు, సెప్టెంబరు 26: అమెరికన్ దేశస్థురాలు, ప్రముఖ సోషలిస్టు అయిన కుమారి మార్గో స్కిన్నర్‌ను నిన్న సాయంత్రం హైదరాబాదు పోలీసులు అరెస్టుచేసి, పోలీసుల నిర్బంధంలోనే విమానంలో బొంబాయి పంపారు. అక్కడనుంచి విమానంలో న్యూయార్కుకు పంపివేశారని తెలుస్తోంది.

కుమారి స్కిన్నర్ మూడు నెలల విసామీద భారతదేశంవచ్చింది. ఇక్కడనుంచి వెలువడే 'పోషలిస్టుపార్టీ' మాసపత్రిక 'మేన్‌కయిండ్' సంపాదకవర్గంలో గత నాలుగునెలలుగా పనిచేస్తోంది. ఈ నెల 20 వ తేదీన కేంద్ర కేశి వ్యవహారాల మంత్రిత్వశాఖ అమెను వెంటనే దేశంనుంచి విడిచి వెళ్ళాలని, మళ్ళీ తిరిగి భారతదేశానికి రావడానికి వీలులేదని ఉత్తరువులు జారీచేశారు.

కుమారి స్కిన్నర్‌ను నేటి సాయంత్రం ఇక్కడి పోషలిస్టుపార్టీ కార్యాలయంలో ఇవ్వగు ఆజపోలీసులతో సహా కొంతమంది పోలీసులు అరెస్టు చేసి, చేంగేటం విమానాశ్రయానికి తీసుకుని వెళ్ళారు. పోలీసులనిర్బంధంలో ఆమెను గం 5-30 లకు విమానంలో బొంబాయికి పంపించివేశారు.

## దేశమంతటికీ ఒకే ప్రభుత్వం: రాష్ట్రప్రభుత్వాలకు స్వస్తి

### జాతీయ సమైక్యతా సమావేశానికి ఆహ్వానితులు పంపిన సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26: గురువారంనుండి ఇదట ప్రారంభం కానున్న జాతీయసమైక్యతా సమావేశానికి ఆహ్వానితులు పంపిన అనేక సూచనలలో రాష్ట్రప్రభుత్వాలనుంచి తగిలించి దేశానికి ఒకే ఒక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే అంశంకూడా వుంది.

ఈ సమావేశం మూడు రోజులు జరుగుతుంది. క్రిందటిసారి ముఖ్యమంత్రుల సమావేశం చేసిన సూచన పరిశీలించి ప్రధాని శ్రీ నెహ్రూ ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. సమావేశానికి పార్లమెంటు వర్గాల నాయకులు, ప్రముఖ విద్యావేత్తలు ప్రసిద్ధభారతశాస్త్రజ్ఞులు, సంఘ సేవకులు, పత్రికా ప్రతినిధులు హాజరవుతారు.

ఇంతవరకు 150 మందికి ఆహ్వానాలు పంపించియున్నారు. వారిలో పెక్కుమంది సమావేశంలో పాల్గొనటానికి అంగీకరించినట్లు తెలుస్తున్నది. సమావేశానికి భారత ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం జరుపుతారు. ప్రధాని శ్రీ నెహ్రూ ఉపన్యసిస్తారు.

ద్రవిడ మున్నేట్రకజగం, ముస్లిం లీగ్, హిందూ మహాసభ మొదలైన కొన్నిపక్షాలను నిషేధించగా మిగతా రాజకీయ పక్షాలలో ఎక్కువ భాగం సమావేశానికి హాజరవుతాయి.

సమావేశంలో పాల్గొనే నాయకులు, ఆర్థిక వేత్తలు చరిత్రకారులు, స్వాతంత్ర్య యోధులలో డా॥ సి. పి. రామస్వామి అయ్యర్, డా॥ ముల్క్‌రాజ్ ఆనంద్, శ్రీ సి.డి. దేశ్‌ముఖ్, ఆచార్య కృపలానీ, శ్రీ జయప్రకాశ్ నారాయణ్, డా॥ వి. కె. ఆర్. వి. రావు, డా॥ తారాచంద్, డా॥ హెచ్. ఎన్. కుంజ్రూ, డా॥ జకీర్ హుస్సేన్, శ్రీ కె. ఎం. పణిక్కర్, డా॥ డి. ఆర్. గాడ్గిల్ ముఖ్యులు. సభికు హాజరయ్యే శాస్త్రవేత్తలలో అణుశక్తి సంఘాధ్యక్షుడు, శ్రీ డా॥ హోమీ భాభా, భారత విజ్ఞానశాస్త్ర సంస్థ, బెంగుళూరు, డైరక్టర్, డా॥ ఎస్. భగవంతంవున్నారు.

పత్రికా ప్రతినిధులలో, భారతి, ప్రాచ్యదేశాల వార్తాపత్రికల సంఘాధ్యక్షుడు, శ్రీ ఏ. బి. వాయర్, అఖిల భారత వార్తాపత్రికా సంఘాధ్యక్షుడు, శ్రీ సి. కె. భట్టాచార్య, భారతీయ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అధ్యక్షుడు, శ్రీ జోసెఫ్ జోసెఫ్, శ్రీ ఏ. ఆర్. భట్ వున్నారు.

సమైక్యతాసమితి అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి, డా. సంపూర్ణానంద్ కూడా సమావేశంలో పాల్గొంటారు.

జాతీయ సమైక్యతా కార్యక్రమం సమయంలో ఇందిరాగాంధి సమితి, ముఖ్యమంత్రుల సమావేశం, ప్రాథమిక కార్యక్రమాన్ని చాలా వరకు సెరవేర్చాయి. అల్పసంఖ్యాకుల భాషా వర్గాలకు రక్షణలు కల్పించటం గూర్చి కేంద్రప్రభుత్వం రచించిన మెమొరాండం, ముఖ్యమంత్రులు సెరవేర్చిన ప్రాథమిక కార్యక్రమాల ఆధారంతో జాతీయ సమైక్యతా సమావేశంలో తీర్మానాలు ప్రవేశపెట్టనున్నారు.

జాతీయ సమైక్యతకు చెందిన వివిధ అంశాలపై సమావేశం ఒక ఛార్టర్ రచిస్తుందో లేక తీర్మానాలు ప్రవేశపెడుతుందో తెలియరాలేదు.

సమావేశం చేసే నిర్ధారణలను ప్రభుత్వం పరిశీలించి, వీలుగా వున్నవాటిని అమలుచేస్తుంది.

"ష్! అల్లరి చెయ్యకండి. నాన్నారు ఫామిలీ ప్లానింగ్‌మీద ఉపన్యాసం రాసుకుంటున్నారు-"

## ముగ్గురు సహాయకులతో సమితికి తాత్కాలిక కార్యదర్శి

### అగ్రరాజ్య చతుష్టయ సమావేశంలో రష్యా సూచన: పాశ్చాత్యరాజ్యాల తిరస్కృతి

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 26:

సమితివ్యవహారాలు చూసేందుకు తాత్కాలికంగా ఒక కార్యదర్శి, ఆయనకు సహాయంగా ముగ్గురు, వుండాలని రష్యా నేడు భద్రతామండలి అగ్రరాజ్య చతుష్టయ సమావేశంలో సూచించినట్లు మండలి అధ్యక్షుడు శ్రీ నాదన్ బారన్స్ తెలియజేశారు.

సహాయకులంటూ వేరే ఎవరూ లేకుండా ఒక కార్యదర్శి వుండాలన్న అమెరికా ప్రతినిధి శ్రీ అడ్లాయి స్టీవన్సన్ ప్రతిపాదనను బ్రిటన్, ఫ్రాన్సులు బలపరచాయట. అయినా నేటి రాత్రి ఇంకా జరుగుతూ సమావేశమవడం తాత్కాలిక ఏర్పాటు గావించడానికి జరిగే ప్రయత్నంలో కొంత అభివృద్ధేనని శ్రీ బారన్స్ చెప్పారు. అయినా మరో సమావేశం ఏర్పాటు చేయడం గురించి నలుగురితోనూ మళ్ళీ చర్చిస్తామని తెలిపారు.

ఈ సమావేశంవల్ల ఒకరింకరమీదేదని రష్యా ప్రతినిధి శ్రీ వాలెరిన్ జోరిన్ చెప్పారు. ఇవ్వాళ్టి సమావేశాన్ని శ్రీ బారన్స్ ఏర్పాటు చేశారు. సమితి సర్వసభ్య సమావేశంలో రేపు ఈ తాత్కాలిక ప్రధాన కార్యనిర్వహణాధికారి నియామకం విషయమై ప్రస్తావన రావచ్చని తాము భావిస్తున్నట్లు పాశ్చాత్యవర్గాలవారు తెలిపారు. ఈ సందర్భంలో శ్రీ మాంగీ స్లిం పేళ్ళ ఇంకా వినవస్తున్నది. ఆయనను సభ్యులు అత్యధిక సంఖ్యలో బలపరిస్తే బహుశః ఆ ధ్యక్షి పదవికి రాజీనామాచేసి కార్యదర్శి పదవిని స్వీకరించగలరని భావిస్తున్నారు.

### నెహ్రూ వైముఖ్యం

అరక్త పక్షక నిర్మాతల సమావేశానికి వచ్చిన ప్రతినిధులు గౌరవార్థం ఉపరాష్ట్రపతి చేసిన విందు సందర్భంలో ప్రధాని శ్రీ నెహ్రూను ఒక విలేఖరి అడగా, "నాకసలు ఇష్టంలేదు" అని సమాధానమిచ్చారు. కార్యదర్శి పదవికి శ్రీ నెహ్రూ తగిన వ్యక్తి, అని సెనేటరు మాన్స్‌ఫీల్డ్, వాల్టర్ నాస్, ఈమధ్య ఒక సూచన చేశారు.

సమితిలో శ్రీ కెన్నెడి ప్రసంగం గురించి వ్యాఖ్యానించమని కోరగా, శ్రీ నెహ్రూ ఆ ప్రసంగం పూర్తి పాఠం శ్రద్ధగా చదువుతానే తమవ్యాఖ్యానించలేమన్నారు.

50 వ రోజు
విజయా వారి
జగదేకవీరుని కథ
ముల్లు విరిగెనోయీ! కదలవేనోయీ! నరుడా తిరిగి చూడు...
దర్శకత్వం: కె. వి. రెడ్డి, B.Sc (HONS)

"తరంగిణి" పునర్ముద్రణం: నెల్లూరు నుండి నెలవారు చుండిన సినిమా పత్రిక త్వరలో మద్రాసునుండి నెలవారు తూంది. ప్రకటన తేదీకై ఎదురుచూడండి!

అడ్వాన్సు పొందండి

రు 300, 600 లేక 1200 లను దినమునకు 50 న.పై., రు. 1 లేక రు. రెండు వంతున రెండుయేండ్లు చెల్లించే పద్ధతిన పొందండి.
Sujata Private Ltd,
(A-2) Qutab Road, Delhi.

ఏజెంట్లు కావలెను

మా అద్భుతమైన ఫోటో ఆఫ్ సెట్ & ట్రైకలర్ బొమ్మల క్యాలెండర్లకు ఆర్డర్లు పొందుటకై అనుభవపరులైన ఏజెంట్లనుండి దరఖాస్తులు కోరడమైనది.
NATHAN & COMPANY,
Tiruchirapalli-8.

## కర్నూలు మునిసిపాలిటీ

### వేలము నోటీసు

31-3-62 తేదీవరకుగల నిల్వ కాలములో, కర్నూలు, కింస్సు మార్కెట్టు కంపలి మునిసిపల్ మాంసపు అంగళ్ళ మీద రుసుములు వసూలు చేసికొను హక్కులను, యీ క్రింది సంతకముదారునిచే 10-10-61 తేదీన ఉదయం 10-30 గంటలనుండి బహిరంగ వేలములో విక్రయింపబడునని యీయబడును. అపరమైనచో మరుసటి దినములలో కూడా వేలములు జరుపబడునని యీ ప్రకటనద్వారా తెలుపడమైనది. వేలం షరతులు వగైరాలు కావలసినవారు మునిసిపల్ ఆఫీసునుండి ఆఫీసు పని దినములలో యేనాడైన వచ్చి పొంద వచ్చును. పాటలో పాల్గొనదలచినవారు మునిసిపల్ ఖజానాలో యెర్నెస్టు సొమ్ము క్రింద రు. 300/- చెల్లించి, పొందిన రశీదును, సాల్వెంట్ సర్టిఫికేటును దాఖలు చేస్తూ, 1961-62 సేలు నోటిఫికేషనుందలి షరతులకు లోబడి, యీ బహిరంగ వేలములో పాల్గొనవలెను.

డి. రామచంద్రారెడ్డి,
మునిసిపల్ కమిషనరు, కర్నూలు.

## సెంట్రల్ ఎక్సైజ్ కలెక్టరేట్, మద్రాసు

### వేలము నోటీసు

కలెక్టర్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్, నెం. 15, హారింగ్‌టన్ రోడ్, చెట్‌పట్, మద్రాసు-31వారి ఆఫీసువద్ద 1961 సెప్టెంబరు 29 వ తేదీన అదిమొదలు ప్రతిదినము ము॥ 2 గంటలకు బహిరంగ వేలములో, కర్పూరము, లవంగములు, గడియారములు, వస్త్రములు, ట్రాన్సిస్టర్ రేడియోలు, ఫ్లాష్ టెక్ కలములు, ఎలెక్ట్రిక్ స్టార్టర్ మోటార్లు, నఫీలీ ఆభరణములు, వన్నతీసిన పాలపొడి, యింకా అనేక రకములైన సరకులు అమ్మబడును. వేలము షరతులు, నిబంధనలు మరియు విక్రయింపబడే సరకుల పూర్తి వివరములు, కావలసినవారు పై ఆఫీసులోని సూపరింటెండెంటు ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్, ఎక్సైజ్ ప్రివెంటివ్, వారినుండి పొందవలెను.

(సం) (ఆర్. ఎస్. కోడికల్)
అసిస్టెంటు కలెక్టర్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్ (టెక్నికల్), మద్రాసు

DA-457(13)/61

## మరణము



తాళ్లరేవు, శ్రీ భుజంగరావు వైద్యశాల వ్యవస్థాపకులున్నూ, భీమక్షిరోమణులున్నూ, మా తండ్రిగారున్ను అగు శ్రీ పొన్నాడ పేరయ్యగారు తమ భౌతిక దేహమును 102వ ఏట విడిచి శ్రీ సర్వసామ నం॥రభాద్రపద శుద్ధ ౧౨ గురువారము ఉ॥ గం 10-30ని॥లకు స్వర్గస్తులైరి.

25-9-1961 తేదీని చిన్న కార్యమును, 1-10-1961 తేదీని పెద్ద కార్యమును తాళ్ళరేవులో జరుపబడునని తెలియజేయడమైనది.

ఇట్లు
పొన్నాడ గోపాలకృష్ణమూర్తి.

## యుఎన్ ఇఎస్‌సిఓ ప్రాజెక్టు 'పఠన సాధనముల ఉత్పత్తి' 1961-62

యుఎన్ఇఎస్‌సిఓ వారు విదేశములలో "పఠన సాధనముల ఉత్పత్తి"గూర్చిన వివరములు సేకరించుకొనుటకు రెండు ఫెలోషిప్స్ మంజూరు చేసియున్నారు.— ఇందు ప్రకాశకుల సంస్థయొక్క విధులు, (గంథకర్తలతో సంబంధములు ప్రచురణలయొక్క చట్టనిబంధనలు (ముద్రణాధికారము, అపకీర్తి వగైరాలు) జనరల్ పబ్లిషింగ్, స్పెషలైజ్‌డ్ పబ్లిషింగ్, పబ్లిషింగ్‌కు చెందిన కాస్ట్ అకౌంటెన్సీ, పబ్లిసిటీ మెథడ్స్, ఆమ్యకవిధానములు వగైరా వివరములు తెలిసికొనవలెను. దరఖాస్తుదారులు పంపు వివరాలు పరిశీలించివేతరువాతి కాలం నిర్ణయింపబడును.

కనీస విద్యామోగ్యతలు: అభ్యర్థులు కనీసము పట్టభద్రులుగా నుంటూ అయిదుయేండ్లకు తక్కువగాని జవాబుదారీగల హోదాలో పనిచేసియుండవలెను లేక సోషల్ ఎడ్యుకేషనుల ప్రచారణలకు బాధ్యతవహించి యుండవలెను. అభ్యర్థులు పబ్లిషింగ్ పనులకు చెందిన యీ క్రింది పనులలో జేనియందగు ప్రత్యేకత గడించియుండవలెను. ఎడిటోరియల్ టెక్నిక్స్, బుక్ అకౌంటింగ్, బుక్ డిస్ట్రిబ్యూషన్ అండ్ ప్రమోషన్, బుక్స్ ఇల్లస్ట్రేషన్, నేషనల్ బుక్సు సెంటర్లకు సంబంధించిన టెక్నికల్ అర్రాంజేమన్ పనులు, లేక అందుకు సమానమైన పనులు మరియు వృత్తికి సంబంధించిన అసోసియేషనులు, పేపర్ బ్యాక్ బుక్సు ప్రిపరేషన్, ప్రొడక్షను, డిస్ట్రిబ్యూషను, ప్రమోషను వగైరా పనులు.

వయస్సు: అభ్యర్థులకు 1961 అక్టోబరు 15వ తేదీనాటికి 40 యేండ్ల వయస్సు మించియుండరాదు. కానీ ప్రత్యేకార్హతలు కలిగియున్నవారి విషయములో వయోపరిమితి కొంతవరకు పెంచబడును.

అర్హులు: ఈ ప్రాజెక్టు క్రింది విదేశములలో చదువుకొనగోరువారు, తాము చదువగోరే శాఖలలో ఉద్యోగం చేయుచూ తమ పై అధికారుల చేశిఫారసుపొంది వుండవలెను. కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వములు, యూనివర్శిటీలు వీటిలో సమానమైన సంస్థలు, ప్రచురణ సంస్థలు, వగైరాలు కూడా దరఖాస్తు చేయుటకు అర్హులు.

అభ్యర్థులు అధికారుల ద్వారా పంపబడిన దరఖాస్తులను అందుకొనుటకు ఆఖరు తేదీ: 1961 అక్టోబరు 15 వ తేదీ.

ఇతర వివరములు, నిర్ణయించిన దరఖాస్తు ఫారములు కావలసినవారు క్రింది అడ్రసుకు వ్రాసికొనవలెను.

గవర్నమెంటు ఆఫ్ ఇండియా విద్యాశాఖ
స్కాలర్‌షిప్స్ డివిజన్—సెక్షన్ Sch 9. న్యూఢిల్లీ.

DA 61/274

## భారత ప్రభుత్వము

ఆహారము & వ్యవసాయ మంత్రిత్వము

నెం.2(34)/61-STI(P&D).A. గుంటకల్లులోని సెంట్రల్ సోర్జీ డిపో వద్ద నిల్వ యుండు దిగుమతియైన 450 టన్నులు మైలో రీజనల్ డైరెక్టర్ (ఆహారము), దక్షిణ రీజియన్, మద్రాసువారిచేత 5-10-61 ఉదయము 11 గంటలకు సెంట్రల్ సోర్జీ డిపో గుంతకల్లు వద్ద వేలములో విక్రయింపబడును. గోడౌను సూపరింటెండెంటు, సెంట్రల్ సోర్జీ డిపో, గుంటకల్ వారికి దరఖాస్తు చేయుచు స్టాకుల క్యాటలాగులు & వేలపు షరతులను ఉచితముగా పొంద వచ్చును.

DA-540(20)/61.

## ఆల్ ఇండియా రేడియో

రేడియో ప్రోగ్రామ్ జర్నల్, 'వాణి'-'ట్రాన్స్‌లేటర్' ఉద్యోగములకు 10-10-61 తేదీలోగా దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇది శాశ్వతికమైన ఉద్యోగము. జీతము స్కేలు: రు. 110-3-131-4-155—ఇని—4-175-5-180 మరియు మామూలు అలవెన్సులు. ఇది షెడ్యూల్డు కులములు/తెగల అభ్యర్థులకు 30 యేండ్లు, ఇతరులకు 25 యేండ్లు. అర్హతలు: ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష అయి, ఇంగ్లీషునుండి తెలుగునకు, తెలుగునుండి ఇంగ్లీషునకు తర్జుమా చేయుటలో కొంత అనుభవం వుండవలెను. జర్నలిస్టుగాను, ఎడిటింగునందు వగైరాలలో అనుభవం కూడా వుండవలెను. ప్రెస్ నందు గాని, జర్నల్ నందు గాని లోగడ పని చేసిన అనుభవం వుండవలెను. దరఖాస్తులను, దరఖాస్తుదారుని స్వదస్తూరిలో చేవ్రాయ్తూ, యీ క్రింది వివరములతో స్టేషన్ డైరెక్టర్, ఆల్ ఇండియా రేడియో, మద్రాసు, వారికి పంపవలెను. (1) పేరు, అడ్రసు, (2) వయస్సు, పుట్టిన తేదీ (3) విద్యార్హతలు (4) అనుభవం (5) కులము. DA-657(3)/61

## డాక్టర్ వృత్తి చేయండి!

ఇంటిలో విరామంగా కూర్చొని వుండేకన్నా, పోస్టల్ ట్యూషన్ ద్వారా, హోమియోపతి చదువుకొని, గవర్నమెంటురిజిస్టర్డు కాలేజ్ ద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము. వివరములకు వెంటనే వ్రాయండి.

Indian Homoeopathic College,
(APM) Jullundur City.

బావట్ల దివ్రిక్టు మునసబ్ కోర్టులో

O. P. 74/60

పిటీషనరు: గంగవరపు వెంకటసుబ్బమ్మ,

మరియు

4 వ రెస్పాండెంటు: గంగవరపు హనుమంతరావు కుమారుడు శేషగిరిరావు గారికి సా॥ జంషెడ్‌పూర్.

పిటీషనరు మునసబ్ కోర్టు వారు పాపరు పిటీషను దాఖలుచేయగా మీ నోటీసు నిమిత్తం 3-10-61 తేదికి వాయిదా వేసినారు. గాన ఆక్షేపణలున్న యెడల వాయిదారోజు 11 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనేది.

ధారా వెంకటకృష్ణమూర్తి,
పిటిషనరు తరపు అడ్వొకేటు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సమాచార పౌరసంబంధముల శాఖ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార పౌరసంబంధముల శాఖలో యీ క్రింద పేర్కొన్న ఉద్యోగాలకై 1961 అక్టోబరు 10 వ తేదీ సా॥ 5 గంటల వరకు అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరబడుతున్నాయి. ఈ ఉద్యోగాల జీతపు స్కేలు రూ. 90-4-110-5-150-7½-180. మామూలు భత్యాలు అదనం.

1. ట్రాన్స్‌లేటర్ - కం - హిందీ రీడరు: (ఒక ఖాళీ)

అర్హతలు: 1. ఏదైనా పరగణింపబడిన విశ్వవిద్యాలయంనుండి హిందీని ప్రత్యేక విషయంగా తీసుకొని బి. ఏ. డిగ్రీ పొంది వుండాలి. లేదా దానితో సమానమైన మరేదైనా విద్యార్హతను కలిగివుండాలి. 2. ఇంగ్లీషునుండి హిందీలోనికీ, హిందీ నుండి ఇంగ్లీషులోనికి అనువాదం చేయడంలో అనుభవంఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యతఇవ్వబడుతుంది. 3. అభ్యర్థుల వయస్సు 1-7-1961 నాటికి 25 సంవత్సరాలలోపువుండాలి.

2. స్టెనోగ్రాఫర్ (ఒక ఖాళీ)(ఇంగ్లీషు)

అర్హతలు: 1. యస్.యస్ యల్. సి. లేక దానితో సమానమైన పరీక్షలో ఉత్తీర్ణుడైఉండాలి. 2. టైప్‌రైటింగు, షార్ట్ హాండ్ (ఇంగ్లీషు) రెంటిలోను హయ్యర్ గ్రేడులో ప్రభుత్వ సాంకేతిక పరీక్షలో ఉత్తీర్ణుడైఉండాలి. 3. వయస్సు 1-7-1961 నాటికి 25 సంవత్సరాలకు లోపు ఉండాలి.

3. ఫిల్మ్ లైబ్రేరియన్: (రెండు ఖాళీలు)

అర్హతలు: 1. హెచ్.యస్.సి. లేక యస్. యస్. యల్.సి. లేదా దానితో సమానమైన మరేదైనా పరీక్షలో ఉత్తీర్ణుడైఉండాలి. 2. ఆడియో-విజువల్ పనిలో రెండేండ్లు అనుభవం పొంది ఉండాలి. 3. వయస్సు 1-7-1961 నాటికి 30 సంవత్సరాలకు లోపు ఉండాలి.

2. ప్రభుత్వోద్యోగులు, ఉన్నతమైన అర్హతలు గల వ్యక్తుల విషయంలో వయఃపరిమితి నిబంధనలు సడలించబడుతాయి. నిమ్న జాతులు, నిమ్న తెగలు వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థుల విషయంలో గరిష్ట వయః పరిమితి మరో 5 సంవత్సరాలవరకు సడలించబడుతుంది.

3. ఈ ఉద్యోగాలు భాగ్యమైనవే అయినప్పటికి నియామకాలు మాత్రం మొదట్లో తాత్కాలిక ప్రాతిపదికపై జరుగుతాయి.

4. ట్రాన్స్‌లేటరు-కం-హిందీ రీడరు, స్టెనోగ్రాఫర్ (ఇంగ్లీషు)ఉద్యోగాలు ఆంధ్ర ప్రాంతానికి చెందిన వెనుకబడిన తరగతి వారికై ప్రత్యేకించబడ్డాయి. ఫిల్మ్ లైబ్రేరియన్ ఉద్యోగాలు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన వెనుకబడిన తరగతులవారికొరకు ప్రత్యేకించబడినవి. వెనుకబడిన తరగతులకు చెందని అభ్యర్థులుకూడా దరఖాస్తు చేయవచ్చును. అయితే వెనుకబడిన తరగతులనుండి తగిన అభ్యర్థులు లభించదని పక్షంలోనే తాత్కాలిక ప్రాతిపదికపై నియమించడానికై వారి దరఖాస్తులు పరిశీలించబడతాయి.

5. అభ్యర్థులు తమ దరఖాస్తులతో యీ క్రింది విషయాలను వ్రాసి పంపాలి: (ఎ) అభ్యర్థి పూర్తి పేరు (విడి అక్షరాలలో) (బి) ప్రస్తుత చిరునామా, శాశ్వత చిరునామా, (సి) వయస్సు, పుట్టిన తేదీ, (డి) యోగ్యతల వివరాలు, (ఇ) అనుభవం. (ఎఫ్) వయస్సు, యోగ్యతలు, అనుభవాలను గ్రుచపరిచే పత్రాలను జతపరచి యీ క్రింద సంతకం చేసినవారికి పంపాలి. ఉద్యోగం చేస్తున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను తమ కార్యాలయాలద్వారా పంపాలి.

6. అభ్యర్థులు తమ స్వంత ఖర్చుల తోనే ఇంటర్వ్యూకు హాజరు కావలసి ఉంటుంది. ఎన్నికయిన అభ్యర్థులు తమ స్వంత ఖర్చుతోనే ఉద్యోగంలో చేరాలి.

నరేంద్ర లూథర్, ఐ.ఎ.యస్.,
డైరెక్టరు,
సమాచార పౌరసంబంధముల శాఖ,
హైదరాబాద్.

## శ్రీదాదంగం

# రష్యాకు వెయిట్ లిఫ్టింగ్ బిరుదు

## పోలిష్ యోధునిచే ప్రపంచ ప్రమాణాల అధిగమనం

వియన్నా, సెప్టెంబర్ 26:

గత రాత్రి యిక్కడ సమాప్తమైన ప్రపంచం, ఐరోపా వెయిట్ లిఫ్టింగ్ పోటీలు రెండింటిలోను రష్యా ప్రథమ స్థానం సహించింది.

ప్రపంచం పోటీలలో అమెరికా ద్వితీయస్థానం సంపాదించ కలిగింది.

ప్రపంచం పోటీలలో రష్యా మొత్తం 42 పాయింట్లు, (2) అమెరికా 24 పాయింట్లు, (3) హంగరీ 19 పాయింట్లు సంపాదించినవి.

ఫిన్లాండ్, జపాన్ నాలుగో మిమ్మది పాయింట్లు సాధించినవి.

మరికొన్ని తరగతుల ఫలితాలు దిగువ తెల్పబడినవి:

మిడిల్ హెవీవెయిట్: (1) పక్కన్ స్కీ (పోలాండ్)—మొత్తము 1047 పౌనులు(కొత్త ప్రపంచ ప్రమాణం) జెర్క్ రీతిలో ఈయన 418¾ పౌనులు ఎత్తి తన ప్రపంచ ప్రమాణాన్నే అధిగమించాడు.

(2) లూయిజ్ మార్టిన్ ((బిటన్)—మొత్తము 1019½ పౌనులు.

(3) మరోబీవ్ (రష్యా) హెవీ వెయిట్ తరగతి: (1) యీ రివ్యూ స్టోవ్ (రష్యా). మొత్తము 525 కిలోగ్రాములు. ఒక కిలోగ్రాము 2.2 పౌనులకు సమానం)

(2) జర్క్ (అమెరికా)
(3) మాకనెన్ (ఫిన్లాండు)

వివిధదేశాలు సాధించిన పతకాలను, బంగారం, వెండి, కంచు పతకాల వివరాన్ని దిగువ తెల్పుతున్నాము.

| | | | |
|---|---|---|---|
| రష్యా | 4 | 2 | 1 |
| పోలెండు | | 2 | 1 |
| అమెరికా | 1 | 1 | 1 |
| హంగరీ | | 3 | |
| ఇటలీ | | 1 | |
| జపాన్ | | | 1 |
| ఫ్రాన్సు | | | 1 |
| ఇంగ్లండు | | 1 | |
| ఫిన్లాండు | | | 1 |

ప్రపంచ పోటీలతోపాటు ఐరోపా పోటీలుకూడా జరిగినవి.

## ఉస్మానియా విజయం

### షటిల్ బాడ్మింటన్ ఫలితాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 25: నేటిరాత్రి ఇక్కడ ఎగ్జిబిషన్ గ్రౌండ్ కోర్టులో ప్రారంభమైన దక్షిణమండలం అంతర్విశ్వవిద్యాలయ షటిల్ బాడ్మింటన్ పోటీలలో ఉస్మానియా ఉత్కళను ఓడించి క్వార్టరు ఫైనల్సుకు చేరుకొన్నది.

బరోడా కర్నాటకపైన, పూనా మైసూర్ పైన విజయం సాధించినవి.

ఈ పోటీలన్నీ 3-0 స్కోరుతో పరిష్కారమైనవి.

## బరోడా పై మైసూర్ గెలుపు

### విశ్వవిద్యాలయ ఫుట్ బాల్ పోటీలు

అణ్ణామలైనగర్, సెప్టెంబర్ 25:- నేడిక్కడ అంతర్విశ్వవిద్యాలయ ఫుట్ బాల్ పోటీలలో మైసూర్ బరోడాపై 8-0 గోలులతో విజయం సాధించింది.

మైసూర్ జట్టులో రైట్ ఎక్స్ ట్రీమ్ శంకర్, సెంటర్ హాఫ్ వేణుగోపాలరెడ్డి, లెఫ్ట్ ఇన్ కృష్ణప్ప తలా ఒకగోలు చేశారు.

### ఎమ్. యు. సి. ఫుట్ బాల్

మద్రాసు, సెప్టెంబర్ 25: ఎమ్.యు.సి. ఫుట్ బాల్ టోర్నమెంటులో పచ్చయప్ప-మివర్సా మ్యూచి మరి ఎనిమిది నిమిషాలలో ముగియనున్న దనగా చీకటిపడి ఆపేశారు. అప్పటికి రెండు జట్లు చెరి రెండుగోలులు చేసినవి.

## కుమారి యామిని నాట్య ప్రదర్శనం

### చెన్నపురి ఆంధ్ర మహాసభ సన్మానం

మద్రాసు, సెప్టెంబరు 25: నిన్న సాయంకాలం పూర్గులోని మ్యూజియం థియేటర్‌లో కూచిపూడి నాట్యంలో ప్రసిద్ధిచెందిన కుమారి యామిని కృష్ణమూర్తిని చెన్నపురి ఆంధ్రమహాసభవారు సన్మానించి, "నాట్యసారేశ్వర" కాంస్య విగ్రహాన్ని బహూకరించారు. (అమెరికాలో భారతరాయబారి శ్రీమతి బి. కె. నెహ్రూ ఈ విగ్రహాన్ని బహూకరిస్తూ కొన్ని సంవత్సరాలలో కుమారి యామిని భారతదేశం మొత్తానికి ప్రసిద్ధురాలికి కావలదు" అని చెప్పారు. శ్రీ జే. వి. సోమయాజులు పెద్దలకు స్వాగతం చెప్పారు.

ఈ సన్మానోత్సవానికి ప్రొఫెసర్ పి. సాంబమూర్తి అధ్యక్షతి వహిస్తూ భరతనాట్య శాస్త్రాచార్యులు చెప్పిన పద్ధతి లక్షణాలన్నీ కుమారి యామినిలో కలవన్నారు. సంస్కృతిని జీర్ణించుకున్న కుమారి యామినికి ఉజ్వలమైన భవిష్యత్తు కలదన్నారు. నాట్యవిద్యను గడించిన వారసులు, కొత్త నాట్యరీతులను ప్రవేశపెట్టటం అందులోను సంప్రదాయాన్ని, ఆయా నాట్యాల ప్రత్యేకతను కాపాడడం గమనార్హమైన పరిణామంగా పుందంటూ కేంద్ర నృత్య పరిశోధక సంస్థ స్థాపన అవసరం ఈ సందర్భంలో కావలసున్న దన్నారు.

మద్రాసు సోషల్ ఆర్టు అకాడెమీవారు, ఇండో-జపాన్ సాంస్కృతిక సంఘంవారు కుమారి యామినికి పుష్పమాలలు సమర్పించారు. భారత ఉపన్యాసకులు డాక్టర్ రాధాకృష్ణన్, పండిత పి. సత్యనారాయణరాజు సందేశాలను పంపారు.

ఈ సన్మానం సందర్భంలో కుమారి యామిని దాదాపు రెండు గంటలసేపు కూచిపూడి నృత్యం, భరతనాట్యం ప్రదర్శించారు. అర్ధనారీశ్వర నృత్యం, కృష్ణ శబ్దం, భామాకలాపం, మందారాకిబ్దం ప్రేక్షకులను తన్మయులను చేశాయి సోదరి యామిని అభినయానికి, చెల్లెలు కుమారిజ్యోతిక్షుత్తు గాత్రంతోభ నిచ్చింది వారి జనకుడు శ్రీ కృష్ణమూర్తి నృత్య నిశ్చితను ప్రేక్షకులకు మధ్య మధ్య పరిచయం చేశారు.

## వాతావరణ వార్తలు

[తెలుగులో వార్తలు: ఉ: 7; మ: 1-50; సా: 7; ఆంగ్లంలో వార్తలు: ఉ: 8. మ: 1-30; సా: 6; రా: 9]

గురువారం, సెప్టెంబరు 28

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని (విజయవాడ రిలే) 6-55 కార్యక్రమ వివరణ 7-15 విజయవాడ వలె 7.45 సంగీత శిక్షణ 8-15 హిం. వా. 8-30 సంగీత పరిచయ కార్యక్రమం.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ రిలే) 12-10 మాధ్యమిక పాఠశాలల(ఉర్దూ) 12-30 పరిశ్రమలలో శిక్షాస్మృతి: ప్రసంగము 1 స్త్రీల సంసార్ (ఉర్దూ) 1-30 రేడియో కళాశాల (విజయవాడ రిలే) 2 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6.05 ప్రా. వా. 6-15 మరాఠీ శ్రోతలకు 7-15 కలక్-షేరీ 7-30 రాష్ట్రవికాస పథక 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ రిలే) 8-30 రేడియో వారా చిత్రం 8-40 విరామ సంగీతం 8-45 షేక్ దావూద్, తబ్లా 9-15 ఉ. వా. 9-30 అఖిలభారత సారస్వత కార్యక్రమం 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

### హైదరాబాదు (బి)

(49.02 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె,

(42.02 మీటర్లు)

మ॥ 11-40 హైదరాబాదు ఎ వలె, 12-10 పిల్ల: నిలయవిద్యానుడు, 12 30 ఎ వలె, 1-00 టి. జి. ఎస్. వీరరాఘవాచారి, 1-30 ఎ వలె, 2-00 టి. జి.ఎస్. వీరరాఘవాచారి,

(60.12 మీటర్లు)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-30 ఎ వలె, 9-15 లలిత సంగీత: 9-30 ఎ వలె, 10-30 ప్రసార సమాప్తి.

### విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 భక్తి రంజని: త్యాగరాజ కృతులు 6-55 ప్రసారవిశేషాలు 7-15 కుంపలుగుంటసైదులు సాహెబ్: నాదస్వరం 7-45 సంగీతశిక్షణ 8 15 హిం. వా.

మ॥ 11-30 లలిత సంగీతం 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 పిల్ల: నిలయవిద్యానుడు 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే) 1. కుంపలుగుంటసైదులు సాహెబ్ నాదస్వరం 1-30 విశ్వవిద్యాలయాలకు మారుతున్న ప్రపంచంలో మన విద్యా విధానం.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రా. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రా. కా. 7-30 ప్రసంగము (హైదరాబాదునుండి రిలే) 7-45 ప్రకటింపబడును 8-30 రేడియో వారా చిత్రం 8-40 సంగీతమాధుర 9-15 ఫిల్మ్ సంగీతం 10 అఖిలభారత సారస్వత కార్యక్రమం 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

### మద్రాసు (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 సుప్రభాతలహరి 7. భాష్యగోష్ఠి 7-15 నేటి కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 కే. వా. 7-30 కె. వైదేహి, కె. పద్మల కీ. మధురగీతం.

మ॥ 1. మహిళా మండలి స్త్రీల కార్యక్రమం 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2. కే. వా.

సా॥ 5-30 ఎస్. నారాయణస్వామి పిళ్ళై: నాదస్వరం 6-05 ప్రాంతీయ కెయిడికల్ 6-15 గ్రామస్థులకు (తిరుచ్చి రిలే) 7. కెయిది విశేషాలు 7-10 తిరుచ్చి వలె 7-15 కే. వా. 7-30 చెన్నై కచ్చేరి: 7-40 రుబాబ్‌పీడు: నీ రియల్ స్కెచ్ (తమిళం) 8. పాడి పశువులు: పాట నేర్చుకుందాము 8-10 గీతమంజరి 8.30 రేడియో వారా చిత్రి 8-40 వాద్య సంగీతం 8-45 సంగీతమాల 9. వసంతరాగువేందన్: 9-30 అఖిలభారత సారస్వత కార్యక్రమం 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

### మద్రాసు (వి)

(211.3 మీటర్లు)

ఉ॥ 6-45 ఎ వలె 7-15 సంగీత క్రమం 10-30 వాతావరణ సూచన.

### హైదరాబాదు (వి)

(49.02 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె,

(42.02 మీటర్లు)

మ॥ 11-40 హైదరాబాదు ఎ వలె, 12-10 పిల్ల: నిలయవిద్యానుడు, 12 30 ఎ వలె, 1-00 టి. జి. ఎస్. వీరరాఘవాచారి, 1-30 ఎ వలె, 2-00 టి. జి.ఎస్. వీరరాఘవాచారి,

(60.12 మీటర్లు)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-30 ఎ వలె, 9-15 లలిత సంగీత: 9-30 ఎ వలె, 10-30 ప్రసార సమాప్తి.

### విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 భక్తి రంజని: త్యాగరాజ కృతులు 6-55 ప్రసారవిశేషాలు 7-15 కుంపలుగుంటసైదులు సాహెబ్: నాదస్వరం 7-45 సంగీతశిక్షణ 8 15 హిం. వా.

మ॥ 11-30 లలిత సంగీతం 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 పిల్ల: నిలయవిద్యానుడు 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే) 1. కుంపలుగుంటసైదులు సాహెబ్ నాదస్వరం 1-30 విశ్వవిద్యాలయాలకు మారుతున్న ప్రపంచంలో మన విద్యా విధానం.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రా. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రా. కా. 7-30 ప్రసంగము (హైదరాబాదునుండి రిలే) 7-45 ప్రకటింపబడును 8-30 రేడియో వారా చిత్రం 8-40 సంగీతమాధుర 9-15 ఫిల్మ్ సంగీతం 10 అఖిలభారత సారస్వత కార్యక్రమం 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

## సహకార కేంద్ర బ్యాంకుల అప్పులకు ప్రభుత్వం హామీ

### ప్రణాళికశాఖమంత్రి రంగారెడ్డి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 26: ఆంధ్రరాష్ట్ర సహకార బ్యాంకుకు సగటుపరపతి విషయంలో స్టేటు బ్యాంకుకు ప్రభుత్వ హామీ పరిమితి 200 లక్షల వరకు హెచ్చించే విషయం ఆలోచనలో వుంది.

ప్రణాళికల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి పత్రికా ప్రతినిధులతో మాటలాడుతూ ప్రస్తుతము స్టేటుబ్యాంకు నుండి రు 100 లక్షల వరకు పరిమితి పొందుటకు ఆంధ్ర సహకార బ్యాంకుకు అవకాశ మున్నదని, ఎరువుల వ్యాపారము ఎక్కువ అయినందున ఈ మొత్తము చాలటము లేదని సహకార సంఘాలవారు అంటున్నారని చెప్పారు. ప్రభుత్వము ఇది వరకే మరో రు 50 లక్షల వరకు పరపతి పెంచి వున్నారని మిగతా రు 50 లక్షలకు కూడా హామీ ఇచ్చే విషయం ఆలోచనలో వున్నదని తెలియజేశారు.

"రిజర్వుబ్యాంకు నుండి రు 5 కోట్ల వరకు ప్రత్యేక పరపతి పొందుటకు వీలుగా హైదరాబాద్ సహకార అపెక్సు బ్యాంకుకు ప్రభుత్వము వారు హామీ ఇచ్చినున్నారు. ఈ పరిమితి హెచ్చింపుకు రిజర్వుబ్యాంకు అనుమతి కోసము చూస్తున్నాము. 1961-62 లో స్వల్పకాల ఋణాల నిమిత్తము రు 27 కోట్లు ఏర్పాటుచేశారు. ఈ మొత్తమును అప్పులద్వారా రిజర్వు బ్యాంకునుండి సహకార బ్యాంకులు, సంస్థల స్వంత నిధులనుండి సర్దుబాటు కావలసి వుంది.

మధ్యకాల ఋణాల నిమిత్తము రిజర్వుబ్యాంకునుంచి 55 లక్షలు పొందుటకు హైదరాబాద్ సహకార అపెక్సు బ్యాంకుకు ప్రభుత్వము హామీ వుంది. దీనికి రిజర్వుబ్యాంకు అనుమతికోసము ఎదురు చూస్తున్నారు. మొత్తమునూ మీద ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు మధ్యకాల ఋణాలు ఇచ్చే నిమిత్తము రిజర్వు బ్యాంకు నుండి రు 185 లక్షలు అప్పు నేస్తున్నారు. సాలీనా పరిమితి రు 300 లక్షలు.

## వన్యమృగ సంరక్షణ కేంద్రాలకు ప్రవేశం

మద్రాసు, సెప్టెంబరు 26: అక్టోబరు 1 నుండి ప్రారంభము కానున్న వన్యమృగ సంరక్షణ సప్తాహములో గిండీలోని మృగోద్యానవనమును, ముదుమలై వన్యమృగ సంరక్షణ కేంద్రము, తంజావూరు జిల్లాలోని కోడైకానాలు అడవులను ఉచితముగా చూచుటకు అవకాశము కల్పిస్తున్నారు.

## మార్కెటు వివరాలు

### హైదరాబాద్

హైదరాబాద్, సెప్టెంబర్ 26:

కిరాయిదారు: నీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

| | |
|---|---|
| 1. తూర్పుబియ్యం | 67/78 |
| 2. దొడ్డుబియ్యం | 55/57 |
| 3. ఆర్కాట్బియ్యం | 56/61 |
| 4. నంబరు 19 బియ్యం | 57/60 |
| 5. గొట్టిబియ్యం | |
| 6. నెం. 24 బియ్యం | 67/78 |
| 7. ఎన్. కె. కె. బియ్యం | 65/67 |
| 8. కుమువ బియ్యం | 60/61 |
| 9. కె. 12 బియ్యం | 64/65 |
| 10. పిల్లి బోగాలు బియ్యం | 61/61.50 |
| 11. తెల్ల జొన్నలు | 35/39 |
|

# శ్రీశైల జీర్ణోద్ధరణ నిధి

## ఉదారంగా విరాళాలు ఇచ్చి నిధి సేకరణను జయప్రదం చేయండి

### నేటి విరాళాలు

మద్రాసు, సెప్టెంబరు26: శ్రీశైల భ్రమరాంబామల్లికార్జునస్వామి పునరుద్ధరణ నిధికి నేడు ఆంధ్ర పత్రిక కార్యాలయానికి చేరిన విరాళాలు:

| | |
|---|---|
| బి. వెంకన్న, గురప్ప, క్లార్ మర్చెంట్స్ కాదరబాద్ జమ్మలమడుగు | 25-00 |
| పెక్కాపోమరాజు అండ్ సన్స్ అజ్జారోమ్ | 15-00 |
| గుతివాగరాజు దగులూరు | 11-70 |
| పెట్టుకూరు వాగిరెడ్డి అనంతపురం గ్రామం | 10-00 |

ఎం. వెంకటమ్మవనపర్తి రు3; పి. శివరామరాజు విశాఖపట్నం రు 2; జలాది పాంబాబరావు నిజామాబాద్ 2; మూరెడ్ల మహాలక్ష్మి విశాఖపట్నం. రు 1-01; మూరెడ్ల సత్యనారాయణ రు 1-01; ఎం. ఇల్లి సత్యం రు 1-01; చి. సత్యనారాయణ. బాపట్ల రు 1; మాచేమల్ల సత్యనారాయణ, పీర్ల హరిప్రసాదరావు కలిసి (వెంకటరమణ ఫాన్సీ స్టోర్స్), విజయవాడ రు 5; గొల్ల రామారావు, తాడేపల్లిగూడెం రు 3.

నేడు మనియార్డర్ల ద్వారా అందినమొత్తం 82-00

(వివరాలు రేపు ప్రకటింపబడును.)

| | |
|---|---|
| నేటి మొత్తం | 162-73 |
| పాత మొత్తం | 50,800-91 |
| వెరశి | 50,963-64 |

### నిన్నటి విరాళాల వివరాలు

నిన్న 25-న మనియార్డర్ల ద్వారా అందిన రు 232-24 కు వివరాలు:

| | |
|---|---|
| గరికపాటిసీతమ్మ, సూర్యాపేట | 20-00 |
| అమరావతి సీతారామమ్మ సూర్యాపేట | 20-00 |
| పెలమకన్ని నారాయణమూర్తి సూర్యాపేట | 10-00 |

ఊరవకొండలోని 'స్వామి వివేకానంద బిల్డింగ్స్' కార్యదర్శి ద్వారా ఎం. లింగయ్య, అనంద చినవీరభద్రప్ప, మేజం వెంకటప్ప, కాంచనం రోగెన్న, వేల్పుల వెంకటప్ప, కామనకట్టు వాగప్ప, నిర్మల చంద్రశేఖరప్ప, గన్నియ గిరప్ప, మిట్టా చంచయ్య, నుండల సుంకన్న, గారింట పార్వతమ్మ తిలార్ హనుమంతప్ప, గన్నే శ్రీరాములు, కామనకట్ట సంజప్ప, చింతా లక్ష్మణస్వామి, చింతా తంగస్వామి, బాయియంపేట వెంకటేశులు, తిగుపురం చిన్నప్ప, పల్లా చిన్నకురియప్ప (వీరంతా కలిసి) 20-68.

| | |
|---|---|
| కె. పి. రామచంద్రారెడ్డి, మర్చెంట్ కడప | 11-00 |
| కొండిబంగారు వ్యాపారస్తుల సంఘం, పార్వతీపురం | 10-00 |
| ఎం. రామకృష్ణయ్యచెట్టి, వంద్యాల | 10-00 |
| తెలికేవర వెంకటరావు ఆర్మూరు | 10-00 |
| శ్రీరామమూర్తి, మచిలీపట్నం | 10-00 |

కాసులుప్పలపాడు:

మట్టుపల్లి శ్రీరాములు రు 2, మట్టుపల్లి వెంకటసుబ్బారావు 2, పట్టుపల్లి శ్రీరంగనాయకులు 2, పద్మనాభు నిజాలయ్య 1, కల్లూరి రాఘవ్య 1, పొలిశెట్టి వెంకటేశ్వర్లు ఓబన్నపాళెం 2, గుమ్మడి వెంకటసుబ్బయ్య, ఉప్పలగూడూరు-రు 1; విజయవాడ :- పైరెడ్డి నరసమ్మ 2; బోయిఇంద్రుమోహనరెడ్డి 1; బోయి గురుమూర్తి రెడ్డి 1; బోయి అన్నపూర్ణ 4; ఎం. రామచంద్రరావు, నెల్లూరు 3; నెల్లూరు ఆర్. ఎస్. ఆర్. మునిసిపల్ హయ్యర్ సెకండరీ స్కూలు 9 వ తరగతి-ఎ, 10 వ తరగతి-ఇ విద్యార్థులు 3-66; పైరెడ్డి తులశిమ్మ, విజయవాడ 6; ఇందుపూరు సుంపుస్వామి సన్స్, గోల్ మర్చంట్, పార్వతీపురం 5; పోకూరు మల్లయ్య, కారేడు 5; పైశ్యరాజు కామరాజు, బర్హంపూర్; బొబ్బిలి రామచంద్రారెడ్డి, మంగలగిడ్డ గ్రామం; కోట్ని రాములు, అనకాపల్లి పైయారం శేషమ్మ, కృష్ణపురం; ముత్యాలరాములు, ఖమ్మం మెట్టు; వెంగడ లింగరాజు అండ్ సన్స్, బర్హంపూర్ (తేలా రు 5-00)

పైరెడ్డి కనకయ్యరెడ్డి, విజయవాడ 4; వడ్లవానిపాళెం పరిషద్ జూనియర్ బేసిక్ స్కూలు విద్యార్థులు మరియు నెల్లూనరిసింహమూర్తి రు 3-57 హెడ్మాస్టర్ పి. ఎస్. నారాయణ ద్వారా దూబనెల్లి సమితి ప్రాథమిక పాఠశాల రు 3-06; ఎ. జి. కె. బాబూజీరావు, కోనేటిమిట్ట రు 2-50; పి. భానుమూర్తి & పి. రాజలక్ష్మి, ఏలూరు రు. 2; పి. వి. రమణ (విద్యార్థి) బర్హంపూర్ రు 2; గజ్జల లింగారెడ్డి మరియు బెల్లంకొండ వెంకటస్వామి, ఉప్పరగల రు 2; పైరెడ్డి అప్పలస్వామిరెడ్డి, విజయవాడ రు 2; దామలూరు సీతారామయ్య, దామలూరు (విజయవాడ) రు 2; పి. రాఘవేంద్రరావు, నిజామాబాద్ రు 1-01; జి. శేషయ్య, గవినివారిపాళెం రు 1-01.

దువ్వూరి సూర్యనారాయణమూర్తి, వెంకట సూరమ్మ, రామభాస్కర సుబ్బారావు, వెంకట సూర్యకాంతం-ఐనపురం, మోటమర్రి ముత్యాలరావు, వల్లూరు; ఎస్. ఎం. కాశింసాహెబ్, - ఇనోల్లపల్లి; ఎం. వి. వెంకటరాములు, నల్లబోయినపల్లి; ఎం. వి. తిప్పయ్య, నల్లబోయినపల్లి; ఎ. నాగన్న, నల్లబోయినపల్లి; కె. వెంకట సుబ్బయ్య, గాండ్లూరు; కలుకం బాద నాగన్న, రాయదుర్గం; పి. రామసుబ్బయ్య, బీటగుంట; (తేలా రు 1); ఇద్దరు భక్తులు కలిసి రు 0-75;

### గమనిక

విరాళములు ఆంధ్రపత్రిక, 7 వంతెనచెట్టువీధి, మద్రాసుకు పంపవలెను.

★

కవర్లలో డబ్బుపెట్టి పంపరాదు. అట్లా పంపడము చట్టవిరుద్ధమని గ్రహించవలెను.

## ఉభయగోదావరిజిల్లాల్లో శ్రీశైలానికి 150 వేల విరాళం

### శ్రీ పైడి లక్ష్మయ్య పర్యటనలో భక్తుల కానుకలు

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, సెప్టెంబరు 25: ఆంధ్రప్రదేశ్ దేవాదాయధర్మాదాయ శాఖాధికారి శ్రీ పైడి లక్ష్మయ్య శ్రీశైలభ్రమరాంబమల్లికార్జున ఆలయ సముద్ధరణ నిధిసేకరణకై గోదావరి జిల్లాల పర్యటనలో నిన్నను రాజమండ్రికి వచ్చారు. ప్రాంతీయ డిప్యూటీ కమిషనరు శ్రీ కోటీశ్వరరావు, తూర్పు గోదావరిజిల్లా అసిస్టెంటు కమిషనరు శ్రీ భాస్కరరావు, పశ్చిమ గోదావరి జిల్లా అసిస్టెంటు కమిషనరు శ్రీ ఎం. గోపాలకృష్ణతో ఆయాజిల్లాలో ముందుగా సంచారంచేసి, నిధికి వసూళ్లు సాగించారు.

విరాళాలుగా సేకరించిన మొత్తం పశ్చిమగోదావరి జిల్లానుంచి 1 లక్ష రూపాయలకు పైగా శ్రీ గోపాలకృష్ణ, తూర్పుగోదావరి విరాళాలు రు 50 వేలు పైగా శ్రీ భాస్కరరావు నిన్న సాయంత్రం శ్రీ రామకృష్ణ సేవాసమితిలో శ్రీ ముత్తింగి అయ్యన్న పాయుడు అధ్యక్షతను జరిగిన, పౌరసభలో, సముద్ధరణనిధి కోశాధిపతి శ్రీ పైడి లక్ష్మయ్యకు సమర్పించారు.

ఇదిగాక అప్పటి కప్పుడు సభలో కూర్చున్న భక్తులు ఒక రూపాయినుంచి రు 116/-లువరకూ ఉదారంగా విరాళాలిచ్చారు. అలా రు 283-75 న. పైసలు సభాస్థలిలో వచ్చింది. ఇంకా పెద్ద మొత్తాలు పట్టణంలోనూ జిల్లాలోనూ కొందరు వాగ్దానాలిచ్చారు.

శ్రీరామకృష్ణమఠ స్థానికశాఖాధ్యక్షులు స్వామి నిర్వికల్పానందజీ తెలుగు నాడుకు శాశ్వతి గురులుగా చెప్పుకోబడుతూవున్న త్రిలింగ ప్రసక్తి ప్రస్తావించి, అట్టి మహాలింగ క్షేత్రం శ్రీశైల సముద్ధరణకు ఉదారంగా విరాళిచ్చి మహత్కార్యానికి చేయూత యివ్వడం ధర్మం అన్నారు.

విమాంస పండితులు శ్రీ రేమెళ్ళ సూర్యప్రకాశశాస్త్రి ప్రసంగిస్తూ దేవాలయాలూ - తీర్థయాత్రలు సందర్శనం, భౌతిక-ఆధ్యాత్మిక విజ్ఞానాల అభివృద్ధికి రెండువిధాల తోడ్పడుట కెటు నిర్దేశించబడినవో వివరించి - దేశకల్యాణం కోసం-స్వీయక్షేమం కొరకు, శ్రీశైల ఆలయ సముద్ధరణకు ఉత్సాహంతో తోడ్పడమని సభాసదులకు విజ్ఞప్తి చేశారు.

పండిత శ్రీ పింపరాల సూర్యనారాయణశాస్త్రి మాట్లాడుతూ స్కాంద పురాణంలోని భీమేశ్వర ఖండంలోని భాగాల ఉటంకించారు. శ్రీశైలం హాజరయ్యో కైలాసమని అభివర్ణించారు.

పండిత శ్రీ చల్లా గోపాలకృష్ణమూర్తి శాస్త్రి కొత్త ఆలయాల నిర్మాణంకన్న కూడా జీర్ణ దేవాలయ సముద్ధరణకు ఎక్కువ ప్రాధాన్యత వున్నదన్నారు. అంగుళంలోనూ [illegible] దర్శన మాత్రాన మోక్షం కలుగుతుందనే యితిహాస ప్రసిద్ధగల శ్రీశైల ఆలయ సముద్ధరణనిధికి తోడ్పడటం గోదావరీ తీరవాసుల ప్రధాన కర్తవ్యమని ప్రోత్సహించారు.

శ్రీ పైడి లక్ష్మయ్య తమ ప్రసంగంలో పాల్కురికి సోమనాథుని పండితారాధ్య చరిత్రలో శ్రీశైల ప్రశస్తి ఎట్లు తెలుపబడిందో వివరించారు. యావద్భారతదేశవాసులకూ మోక్షమునిచ్చేవిగా తెలుపబడినవి-కేదారంలోని గంగ త్రావుట, కాశీలో మరణించుట-శ్రీశైల శిఖర దర్శనం, అట్టిపరమోత్కృష్ట యాత్రా స్థలి మన ఆంధ్రులోనుండుట మనకు గర్వకారణమగుటయేగాక ఆ యాత్రా స్థలికి యాత్రీకులు సులువుగా సకల సౌకర్యాలతో పోగలిగే అవకాశమూ ఆలయ సముద్ధరణ చేయుటకూడా మన ఆంధ్రులందరి బాధ్యత అన్నది గుర్తించి ఆ బాధ్యత నిర్వర్తించాలని ప్రబోధించారు. దేశంలోని ప్రముఖదేవాలయాలు రెండూ ఒకవిపాలయం (తిరుపతి), ఒక శివాలయం (శ్రీశైలం) మన ఆంధ్రలో నే వుండటం మన అదృష్టమన్నారు.

ఏనాడో అవధూత దత్తప్రభువు-శ్రీకృష్ణదేవరాయలు-మహారాణి రుద్రమదేవి 75 గ్రామాలు శ్రీశైల ఆలయానికి అగ్రహారాలుగా ఇచ్చినట్లు చరిత్ర కన్పిస్తుంది కాని యిప్పుడు ఆలయానికి ఆస్తియేమీ లేదు అన్నారు.

సభలో శ్రీ మండపాటి అరవిందరు. 116/-లు, శ్రీ పాలోలు సోమరాజు రు. 25/- శ్రీ రావు వెంకటసీతారామస్వామి రు. 25/- శ్రీ ఉప్పు సూర్యారావు రు. 20/- ఒక భక్తురాలు రు. 10/- లుగా మొత్తము రు. 283.75 న. పై. విరాళాలు అప్పటికప్పుడిచ్చారు.

## కాంగో కటాంగాల మధ్య సామరస్యానికి సమితి కృషి

### జనరల్ మొబుటూ సైనికబలాలు లులువాబర్గ్ చేరినట్లు వెల్లడి

లియోపాల్డ్‌విల్లి, సెప్టెంబర్ 26: కాంగో కేంద్రప్రభుత్వానికీ కటాంగా అధ్యక్షుని కీ మధ్య ఒప్పందంద్వారా కటంగాసమస్య శాంతియుతంగా పరిష్కారమయేటట్లు చేయటానికి ఇక్కడి సమితి సైన్యాధికారవర్గం కృషి చేస్తోంది.

అయితే, కటంగాను బలప్రయోగంతో ఆక్రమించటానికి జనరల్ మొబుటూ అధ్యక్షుని కీ మధ్య ప్రభుత్వసేనలు అప్పుడే ఉత్తర కటంగాలోని లులువాబర్గ్ చేరినట్లు తెలిసింది.

నిన్న కటంగా అంతటా ఎటువంటి సంఘటనలూ లేకుండా ప్రశాంతంగా గడిచిపోయినట్లు లియోపాల్ బిల్లీలోని స్వీడనుదేశపు ఉద్యోగి ఒకరు పాకిస్థాన్‌లోని తమ ప్రభుత్వానికి టెలిఫోన్‌ద్వారా తెలియజేశారు.

ఎలిజబెత్ విల్లీలో సమితి ప్రతినిధి శ్రీ ఓబ్రీన్ పత్రికలవారితో గోష్ఠిలో తాము అక్కడికి అదనపు బలగాలను రప్పించటంలేదని చెప్పినట్లు ఉత్తర రొడీషియాలోని ఎన్‌డోలాకు రాత్రి చేరిన వార్తలనుబట్టి తెలిసింది. ఆహార పదార్థాలూ, పెట్రోలూ, ఇతర సరుకులూ మాత్రమే సమితి అక్కడికి చేరవేస్తున్నదనీ, సైనికులనూ, ఆయుధ సామగ్రినీ కాదనీ ఆయన అన్నారు.

కటంగాలో సమితికి 9 వేల సేనవున్నదనీ, అందులో భారతీయులు 3500, ఎథియోపియన్లు 1000, స్వీడన్‌వారు 800, ఐరిష్‌వారు 800, మిగతావారిలో చాలామంది మలయావారనీ ఆయన చెప్పారట.

### భారత విమానదళ అధికారి ఆగమనం

సమితికి భారతదేశం పంపుతున్న కాన్బెరా విమానాల వినియోగానికి తగు ఏర్పాట్లు చేసే నిమిత్తం ఆదేశపు విమానదళాధిపతి వైస్‌మార్షల్ పింటోకొందరు సహచరులతో నిన్న లియోపాల్డ్ విల్లీ వచ్చారు. వీరు కటంగాలో కీలక స్థానాలకు వెళ్ళి చూస్తారని అనుకొంటున్నారు.

సమితికి వివిధదేశాలు పంపుతున్న విమానాలు నిన్ననే వచ్చేస్తాయని అనుకొన్నారు. కాని ఇంకా రాలేదు. ఎథియోపియానుంచి వస్తున్న 4 జెట్ విమానాలు ఉగాండాలో ఆగి, మళ్ళీ బయలుదేరినట్లు తెలిసింది. ఇవి అక్కడి ఎందుకు ఆపివేయబడిందీ తెలియలేదు. భారతవిమానాలు వచ్చేవారు వస్తాయనుకొంటున్నారు.

పొరుగునవున్న వనుకటి ఫ్రెంచి కాంగోలో నిన్న ఫ్రెంచి పారాచూట్ సైనికులు పారాచూట్‌లద్వారా క్రిందికి దిగటం సాక్షంచేయటం కనిపించింది. ఇది కాంగో ప్రభుత్వాన్ని బెదిరించటానికి ఉద్దేశింపబడి వుంటుందని ఇక్కడ భావిస్తున్నారు.

### షోంబేతో ఒప్పందం ఇంకా ధృవపడలేదట

ఇదిట్లా వుండగా, సమితి ప్రధాన కార్యాలయం (న్యూయార్క్) కటంగా యుద్ధవిరమణ ఒప్పందంపై ఇంకా సంతకాలు జరగలేదని ఇక్కడి సమితి ప్రతినిధి ఒకరు తెల్పారు.

కాంగో కేంద్రప్రభుత్వం ఈ ఒప్పందాన్ని ఆమోదించని సంగతి తెలిసిందే.

## చైనా సభ్యత్వ సమస్య

### మొదటిసారిగా చర్చకు సమితి నిర్ణయం

### 91 అంశాల జాబితా ఆమోదం

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 25: సర్వప్రతినిధిసభ నేటిరాత్రి 91 అంశాల జాబితాను ఆమోదించడంతో సమితిలో చైనాప్రవేశం సమస్య మొట్టమొదటిసారిగా చర్చకు రానున్నది. దీన్నిగురించి న్యూజిలాండ్, రష్యాలు, ప్రతిపాదించిన తీర్మానాలు రెండూ పేర్వేరుగా వున్నవి.

అణ్వస్త్ర పరీక్షలను నిరాయుధీకరణకు ముడిపెట్టాలని సోవియట్ చేసిన ప్రతిపాదనను అత్యధిక సంఖ్యాకులు వ్యతిరేకత తెలిపారు. బ్రిటన్ అమెరికాల తీర్మానాన్ని 85-10 వోట్లతో ఆమోదించారు. అంతర్జాతీయ కంట్రోలుక్రింద ఈ పరీక్షల నిషేధం జరగాలని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

చైనా ప్రజారిపబ్లిక్‌కు సమితిలో ప్రవేశం లేకపోవడం నిరాయుధీకరణ, పలసవాదం, వనుకబడిన దేశాల ఆర్థికాభివృద్ధి, మొదలగు సమస్యలు క్లిష్టమవుతున్నవని శ్రీ వాలెరిన్ జోరిన్ తమ ప్రసంగంలో తెలిపారు.

ఆ విషయం వల్లడించిన విమ్మటనే ప్రభుత్వం కటంగాను తమ సైనికచర్యల ద్వారా స్వాధీనపర్చుకొనటానికి పార్లమెంటు ఆమోదాన్ని పొందింది. తదనుసారమే మొబుటూ సేనలను పంపటం అయింది.

### స్వంత శతఘ్నులకే కటంగా పోలీసుల బలి

ఎలిజబెత్ విల్లీలో కటంగా పోలీసులు 2 మంది భారతీయ డోగ్రా సైనికులచే కొట్టి చంపివేయబడ్డారనేది అబద్ధమనీ, బెల్జియం సేనాపతుల ఆదేశానుసారం ప్రేల్చబడిన కటంగా శతఘ్నులకే వారు బలి అయారనీ అక్కడి సమితి రెండవ ప్రతినిధి శ్రీ మైకేల్ లోంబెలిన్ నిన్న వెల్లడించారు.

### కటంగా విషయంలో బ్రిటన్ వైఖరి

కటంగా విషయంలో తమ వైఖరిపై కాంగోప్రధాని తన అభిప్రాయాన్ని తమకు తెలియజేసినమాట నిజమేనని, అయితే అది 'నిరసన తెలపటం' కాదనీ బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. కాని కాంగో సమాచారమంత్రి శ్రీ ఇలియో, ప్రధాని శ్రీఅదౌలా బ్రిటన్ ప్రతినిధిని పిలిపించి నిరసన తెల్పినట్లు, గత శనివారంవాడు వెల్లడించివున్నారు.

న్యూఢిల్లీలోని బ్రిటిష్ హైకమిషనరు సర్ పాల్ గోరీ బూత్ నిన్న సాయంత్రం ప్రధాని శ్రీ నెహ్రూను, కలుసుకొని ఒక అరగంటసేపు మాట్లాడారు. కటంగాలో పరిస్థితిగురించీ అక్కడ సమితిపాత్రను గురించీవారు ప్రధానంగా చర్చించినట్లు తెలిసింది. కాంగో అంతా ఏకదేశంగా వుండటమే బ్రిటన్ అభిమతమని శ్రీ బూత్ శ్రీ నెహ్రూకు విశదం చేసినట్లు తెలిసింది.

## విశాఖరేవులో సమ్మె

విశాఖపట్నం, సెప్టెంబరు 26. విశాఖరేవులో కార్మికుల సమ్మె ఇంకా సాగుతూ వుంది. సరుకులు దించవలసిన రేవులో పేరు వాలుగు నౌకలు నిలిచిపోయాయి. (స్వ. వి.)

## "విశ్వశాంతి" నౌక ప్రారంభోత్సవం

### 3 వ ప్రణాళికలో నిర్మించిన 2 వ నౌక

విశాఖపటణం, సెప్టెంబర్ 26: ఇక్కడ నిర్మించిన 12309 టన్నుల వాహక శక్తిగల సరకులనౌక "విశ్వశాంతి"కి హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రం మేనేజింగ్ డైరెక్టరు కమడోర్ బి. ఎన్. లీలీసేటి ఉదయం జలప్రవేశోత్సవం జరిపారు. ఇది విస్పరక్ షిప్పింగ్ కార్పొరేషనుకు చెందినది. తృతీయప్రణాళిక కాలంలో ఇక్కడ నిర్మించిన నౌకలలో ఇది రెండవది. మొదటిది "స్పిట్ ఆఫ్ పంజాబ్."

తృతీయ ప్రణాళికకింద 75 వేలనుంచి లక్షటన్నులవాహక శక్తికల నిర్మాణాన్ని ఉద్దేశించారు. ఇంతవరకు 25,000 టన్నుల వాహకశక్తిగల నౌకలను నిర్మించారు.

ఆదినుంచి ఈ నౌకా నిర్మాణ దళంలో ఇప్పటికి 217 వేల టన్నుల వాహకశక్తిగల నౌకలను నిర్మించారు. అందులో విశ్వశాంతి 80 వ నౌక దీని ప్రారంభోత్సవం ఆగస్టు 25 నే జరగవలసివుంది. కాని నౌకాకేంద్రంలో సమ్మెవల్ల వాయిదాపడింది. మార్కింగ్ విభాగంలో సులభమైన పని పద్ధతులు నూచించినందుకు శ్రీ ఎస్. కె. పాయుడుకు ఈ సందర్భంలో 100 రూ. బహుమతి ఇచ్చారు. (స్వ. వి.)

## గుడ్స్‌బళ్లు ఢీకొని డ్రైవర్, ఫోర్‌మన్ మృతి

### మరో ఇద్దరికి గాయాలు

పాట్నా, సెప్టెంబర్ 25: ఇదటికి 129 కిలోమీటర్లదూరాన బక్సర్ సమీపంలో, ఈస్టర్న్ రైల్వేశాఖకు చెందిన చౌసా, గాహ్‌మర్ స్టేషన్ మధ్య నేటి వుదయం రెండు గుడ్స్ బళ్ళు ఢీకొనగా డ్రైవరు, ఫోరుమన్ మిరణించారని రైలు సిబ్బందిలోని మరో ఇద్దరు గాయపడ్డారని నే డిచటికి సమాచారం అందింది.

బక్సర్, మొగల్ సెరైల మధ్య రైళ్ళ రాకపోకలకు అటంకం ఏర్పడింది. మెయిల్, ఎక్స్‌ప్రెస్ బళ్ళను పాట్నాగుండా మళ్ళిస్తున్నారు. రైలు మార్గాన్ని నిరాటంకంగా చేయడానికి సుమారు 24 గంటలు పడుతుందని దీనాపూర్‌లోని ఈస్టర్న్ రైల్వే అధికారులు తెల్పుతున్నారు.

ప్రమాద కారణాన్ని పరిశోధిస్తున్నారు.

## టిబెటన్‌లపై కమ్యూనిస్టుల ఘోరహింసాకృత్యాలు

### సమితి చర్య తీసుకోవాలని మలయా విజ్ఞప్తి: ప్రచ్ఛన్న యుద్ధము ఎత్తేసని రష్యా విమర్శ

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 25: టిబెటన్ ప్రజలపై కమ్యూనిస్టు పాలకులు జరుపుతున్న అఘాయిత్యాలను నిరోధించడానికి అత్యవసర చర్యలను తీసుకోవాలని మలయా నేడు సమితి సర్వప్రతినిధి సభకు విజ్ఞప్తి చేసింది. మలయా ప్రతినిధి శ్రీ అహమద్ కమాల్ ప్రసంగిస్తూ టిబెటన్లు తమ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల రక్షణకై సమితివైపు చూస్తున్నారని, కనుక ఈ విషయంపట్ల సభ్యులందరూ తగుశ్రద్ధ వహించాలని కోరారు.

మలయా, తాయ్‌ల్యాండులు సంయుక్తంగా ప్రతిపాదించిన ఈ అంశంపై శ్రీకమాల్ మాట్లాడుతూ టిబెటన్ మానవహక్కులు భగ్నంకావడమే కాక, ఏడాది నుంచి పరిస్థితి ఏమాత్రం మెరుగవలేదని ఇది ప్రచ్ఛన్న యుద్ధంలో భాగమంటూ దీనిని చర్చ నీయాంశాలలో చేర్చకపోవటం తగదని వాదించారు. ఆఫ్రికాలో పాశ్చాత్యులు ఇదే విధంగా పాగిస్తుంటే ఎలా గొంతెత్తి ఖండించారో, ఇప్పుడు ఇక్కడ కూడా అలాగే చేయాలని సూచించారు.

జపాన్ ప్రతినిధి కూడా బలపరచారు. చివరకు 48-14 తేడాతో దీనిని చర్చకు అమోదించారు. 35 మంది గైరు హాజరయారు.

సోవియట్ ప్రతినిధి శ్రీ జోరిన్ తమ ప్రసంగంలో ఈ టిబెటన్ వ్యవహారం అన్నది కల్పితమని, జీవం లేనిదని విమర్శించారు. ఇటువంటి వాటిని సమితి సర్వసభలో ప్రస్తావించ బూనడం ప్రచ్ఛన్నయుద్ధలక్ష్యాల సాధించ గోడమేనన్నారు. టిబెట్ చైనా అంతర్భాగమని నొక్కి వక్కాణించారు.

### ఖిషక్ శిరోమణి శ్రీ పొన్నాడ పేరయ్య మృతి

తాళ్లపాలెం, సెప్టెంబరు 22: శతపృష్ఠులు ఖిషక్ శిరోమణి శ్రీ పొన్నాడ పేరయ్య ఈ నెల 21 వ తేదీన స్వగృహంలో మరణించారు. భార్య ఒక కుమారుడు, నల్గురు కుమార్తెలు వున్నారు. వీరు ప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు. శ్రీ కనుమూరి భుజంగరావు పంతులువద్ద ఆయుర్వేదం అభ్యసించి, శ్రీ భుజంగ రాజ్వైద్యశాలను స్థాపించి ప్రసిద్ధిచెందారు.


పౌదిలి పంచాయితి కోర్టులో

కేసు నెం. 4/1961 లు

వాది: పంచాన్నుల దక్షిణామూర్తి శాస్త్రి, పౌదిలె.

ప్రతివాది: చిల్లర వెంకటసుబ్బయ్య తండ్రి సుబ్బయ్య, పౌదిలె.

వాది ప్రతివాది బాకీ రాబట్టుకొనుటకుగాను ప్రామిసరీనోటును దావా చేయగా 3-10-61 వ తేదీ పగలు 3 గంటలకు వాయిదా వేయబడియున్నది. ఆక్షేపణలున్నచో తెలుసుకునేది. లేనిచో పనోక్తమందు తీర్మానించబడును.

కె. నారాయణస్వామి, ప్రెసిడెంటు.

ఏ.జీ.ఎస్ నీలగిరి తైలము

★ ఇన్ఫ్లుయంజా
★ జ్వరము
★ నొప్పులకును






ఆంధ్రప్రదేశ్ & పాండిచ్చేరి విశాఖపట్నం జనరల్ స్టోర్సు ఏజెన్సీస్, విజయవాడ. కోరుకొండ



ఫిల్టర్ సిగరెట్లు అన్నింటిలోనికి

సిమ్లా బహుళ

ప్రజాదరణపొందిన కారణం

మీరు బాగా

అలసి పోయారా?

అలసట పోగొట్టుటకు

పి నో-మాల్ట్

అమోఘమైన టానిక్

నూత్న ఉత్సాహానికి పుష్టికి



బెంగాల్ ఇమ్యూనిటీ

BI/VM/ -59



ఇండియన్ ఎయిర్‌లైన్స్

ప్రకటన

శీతాకాలపు కొత్తవేళలు

1961 అక్టోబరు 1 వ తేదీ నుంచి

వివరాలకు దయచేసి మీ ట్రావెల్ ఏజెంట్‌నుగాని లేదా మీ సమీపంలోగల ఐఎసి బుకింగ్ ఆఫీసులోగాని కనుక్కోండి

INDIAN AIRLINES

5 & 6, మౌంట్ రోడ్, మద్రాసు. టెలిఫోన్: 86433(4 లైన్లు) IAC-134 D-TB

## గంటల పంచాంగం

శ్రీ క్లిష్టనామ సం॥ భాద్రపద మా॥ తదియ 1961 సం॥ సెప్టెంబరు 27 బుధవారం మా॥ తదియ ప. 8-42; శ్రవణ బా. 2-19; వర్జ్యం ప. 12-33 ల 2-5 మ.

మా॥ చవితి సెప్టెంబరు 28 గురువారం సు॥ చవితి ప. 7-3; కృత్తిక బా. 2-0; వర్జ్యం ప. 2-9 ల 3-44 మ.

ఆంధ్రపత్రిక

ఒకలేఖిని యొకరంబిన
నకలకన్ యత్రియము తన మనంబున నగు వా
క్రమంబు నని పేయుమనికి
నకాయంబు పరమధర్మపథముం కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్లిష్టనామ సం॥ భాద్రపద మా॥ తదియ
బుధవారం

## కెనెడీ ప్రసంగం

అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ సమితి సర్వప్రతినిధి సభలో మాట్లాడుతూ ప్రపంచంలో ఉద్రేకాలు తగ్గే సూచనలు కొన్ని చేశారు. అందులో బెర్లిన్ సమస్యను గురించి ఆయన చెప్పిన మాటలవల్ల ఈ సమస్యనుగురించి అమెరికా పైఖరిలో కొంత మార్పు వచ్చినట్లే గ్రహించవలసివస్తున్నది. ఐరోపాలో రెండు జర్మనీలఉనికిని గుర్తించడమూ, గుర్తించకపోవడమూ అన్నదే ఇక్కడ ప్రధాన సమస్య. ఇప్పుడు శ్రీ కెనెడీ సమితిలో ఆ విషయాన్ని, అనగా రెండు జర్మనీలు వున్నవి అన్న విషయాన్ని, అంత బాహాటంగా కాకపోయినా సరళగర్భంగా అంగీకరించారు. సోవియట్ రష్యా తూర్పు జర్మనీతో శాంతి సంధి చేసుకొనడం వల్ల, బెర్లిన్ సమస్య పరిష్కారమస్సాధ్యంకాదు అన్నారు. ఇప్పుడు అమెరికా అధ్యక్షుడు ఈమాటనుచెప్పడంవల్ల ప్రపంచ యుద్ధానికి దారితీయగల ఈ సమస్య కొంతవరకు పరిష్కార మార్గంలో పడినట్లే చెప్పవలసి వుంది.

అయితే బెర్లిన్ సమస్యకు సంబంధించిన చిక్కులు కూడా మరికొన్ని వున్నాయి. పశ్చిమ బెర్లిన్‌లో పాశ్చాత్య రాజ్యాల హక్కులకు సంబంధించిన చిక్కులు అవి. ఈ పశ్చిమబెర్లిన్‌ను "స్వతంత్ర నగరం" క్రింద ప్రకటిస్తే, ఆ చిక్కులు తీరిపోగలవని రష్యా అంటున్నది. కాని ఆరకమైన పరిష్కారం పాశ్చాత్యులకు ఇష్టంలేదు, అందుకు కారణం వుంది. పశ్చిమ బెర్లిన్‌ను "స్వతంత్రనగరం"గా ప్రకటిస్తే పాశ్చాత్యరాజ్యాలు అనుభవిస్తున్న కొన్నిరకాల హక్కులను ఇతర రాజ్యాలకూడ అనుభవించడానికి వీలవుతుంది. ముఖ్యంగా జర్మనీతో యుద్ధం చేసి వున్న రాజ్యాలన్నిటికి అటువంటి హక్కులు వున్నట్లు గుర్తించవలసివస్తుంది. అప్పుడు పశ్చిమ బెర్లిన్‌లో, ఇప్పుడు పాశ్చాత్య రాజ్యాలకు చారిత్రకంగా లభ్యమైవున్న హక్కులు లేకుండాపోతాయి. శ్రీ కృశ్చేవ్ చేసిన ఈ ఎత్తును మాత్రమే ఇప్పుడు పాశ్చాత్యరాజ్యాలు ప్రతిఘటిస్తున్నాయి. రష్యా ఈ విషయాన్ని గ్రహించింది గనుకనే ఈమధ్య తనవైఖరిని కూడా కొంతవరకు మార్చుకున్నది. ఫ్రెంచి మాజీప్రధాని శ్రీ పాల్ రేనాడ్‌తో, ఇంకా ఇతరులతో జరిపిన గోష్ఠులలో కృశ్చేవ్ వెల్లడించిన అభిప్రాయాలు ఇందువల్ల కల్గినవేనని భావించడం తప్పుకాదు.

శ్రీ కెనెడీ ప్రసంగంలో ఈ సమన్వయతు నంబంధించే ఇంకో ప్రధానమైన వాక్యం వుంది. పశ్చిమ జర్మనీలో పాశ్చాత్యుల హక్కులను రష్యా గుర్తించే పక్షంలో ఐరోపా భద్రత కోసం, ఇతర ఐరోపారాజ్యాల న్యాయబద్ధమైన కోర్కెలను గుర్తించడానికి తమకు అభ్యంతరం ఏమీలేదని ఆయన అన్న ఆ వాక్యంలోని అర్థమై కన్పిస్తున్నది. అనగా, జర్మనీ, పోలెండుల సరిహద్దు సమస్య కూడా ఇక్కడ గాఢంగా ప్రసంగింపబడినదని అర్థం చేసుకోవలసి వస్తున్నది. గత ప్రపంచయుద్ధం తర్వాత ఓడర్, నీస్ రేఖను జర్మనీ పోలెండుల సరిహద్దుగాతీర్చారు. ఐతేపశ్చిమజర్మనీ ఆ సరిహద్దును ఇంకా గుర్తించలేదు. ఇంకా చాలా రాజ్యాలు ఆమోదించలేదు. ఇప్పుడు శ్రీ కెనెడీ ప్రసంగంలోని ఈ మాటలో ఆహామీ వున్నట్లు ధ్వనిస్తున్నది.

అందువల్ల ఇప్పుడు రష్యాగనుక కెనెడీ ఈ ప్రతిపాదనలకు ఆమోదిస్తే, జర్మన్ సమస్య, బెర్లిన్ సమస్యాకూడా శాంతియుతంగా పరిష్కారం అయిపోతాయి. అప్పుడు నిరాయుధీకరణ సమాలోచనలు తాపీగా జరగగల అవకాశం లభిస్తుంది. ఇప్పుడు జర్మన్, బెర్లిన్ సమస్యలను గురించి ఉద్రేకాలు పెరగడం వల్లనే తిరిగి ఆయుధాలపోటీ ప్రారంభం అయింది. కాబట్టి ఆ సమస్యగనుక పరిష్కార మార్గంలోపడితే ఈ సమస్య కూడా పరిష్కారమార్గంలో పడుతుంది.

ఇందుకు కూడా శ్రీ కెనెడీ కొన్ని సూచనలు చేశారు. ముందు అణ్వస్త్ర నిషేధంతో నిరాయుధీకరణ సమాలోచనలకు విగుదామని ఆయన సూచిస్తున్నారు. అయితే ఇక్కడ ఒక చిక్కువున్నది. శ్రీ కెనెడీ అన్నిరకాల అణ్వస్త్ర పరీక్షలను నిషేధించమనడంలేదు. ఆరుబయలు పరీక్షలను మాత్రమే నిషేధించాలి అంటున్నారు. ప్రపంచంఏమో అన్నిరకాల పరీక్షలను నిషేధించాలని కోరుతున్నది. రష్యాప్రధాని తాము ఇందుకు సిద్ధంగా వున్నామంటున్నారు. అమెరికాకూడా ఇట్టి పద్ధతిని ఆమోదించాలి. అప్పుడు ఈ వ్యవహారం కొంతవరకు తేలగల అవకాశం లభిస్తుంది.

ప్రపంచంలో ఏ అగ్రరాజ్యానికి ఆ అగ్రరాజ్యం శాంతిప్రవచనాలను వల్లిస్తున్న దేగాని ఆ శాంతి సాధనకు ఏది సరియైన మార్గమో నిర్ణయించుకోలేకపోతున్నది. ఇందుకు కారణం ఒక అగ్రరాజ్యానికి మరో అగ్రరాజ్యం అంటే వున్న భయం కారణం కావచ్చు. అందుచేతనే, ఏ రాజ్యానికి ఆ రాజ్యం తన అణ్వస్త్ర సంపద మీద ఆశలు పెట్టుకొని శాంతిని సాధించవచ్చు ననుకొంటున్నది. అనగా అణ్వస్త్రముల బలంవల్ల శాంతిని కాపాడగలమని ఏ రాజ్యానికి ఆ రాజ్యం భావిస్తున్నది. అయితే ఆ శాంతి ఎటువంటిది? అది అంతా కోగకుంటున్నటువంటి శాంతియా? లేక ఏ అగ్రరాజ్యానికి ఆ అగ్రరాజ్యం కోయకుంటున్నటువంటి శాంతియా? ఇది తేలడం లేదు. గనుకనే, ఇంకా ప్రపంచంలో శాంతి సాధనకు సరియైన మార్గం ఏర్పడడంలేదు. ఇప్పుడు శ్రీ కెనెడీ ప్రసంగంలో సర్వప్రపంచం కాంక్షించే శాంతి వైఖ్యాన స్థాయిలో జెర్మనీకు సమావేశం విషయం ఆలోచించవల్సి వుంది. సమావేశ ప్రభావ పరిశీలనలో యిదొక అంచనామాత్రమే. కాబట్టి ఆ సమావేశ కర్తృం విధేయవిధానంలో ఎలాంటికో అని ఆలోచించేముందు మనం గుర్తించవల్సిన దేమిటంటే ఇరవై విదు రాజ్యాలు, అంటే ప్రపంచజనాభాలో చెప్పుకోదగ్గ జనాభాగలవారాలం, తమవికీ భావాన్ని ఈ సమావేశంలో వ్యక్త పరిచాయి.

సంబంధంలేకుండా పుండడం అనే మాటకు అర్థం దాని అభిప్రాయాలు ఎలావున్నవి "తటస్థం" అనేమాట ఈ సందర్భంలో పరిహాసాస్పదమనే జెప్పవచ్చు. ఐతే, సమావేశంలో పాలుపడి ఆయా అభిప్రాయాలనుబట్టి మనకి ఒకేసత్యం ఫిలిప్పీన్సు నుంచి, అల్జీరియా, లేదా, లండనునుంచి చూసినప్పుడు ఎలా మారిపోగలవో తెలుస్తుంది. సభలో పాల్గొన్న ప్రతినిధులకుకూడా తీవ్రమైన అభిప్రాయాలు లేకపోలేదు.

పశ్చిమరాజ్యాల దృక్పథంలో ఇంచుమించుగావున్న అభిప్రాయం ఏమిటి అంటే "బెర్లిన్‌రాజ్యాలు స్వేచ్ఛా ప్రపంచం" అనేమాటను అర్థం చేసుకోలేక పోయాయి. ప్రపంచం మూడు మాటములు. రష్యా; అమెరికాయూడోది "తాను" అని వారిభావన.

ఇక ముందట పేర్కొన్న రష్యా అమెరికా కూటములపట్ల తిక్కశ్రేణులు మాపాల్సిన అవసరం లేకపోయినా, తమలోతాము కలిసిమెలిసి వుండాలని గ్రహించినట్లు స్పష్టపడుతోంది. ఈ రాజ్యాలలో కొన్నింటి విధానం పాశ్చాత్య ప్రజాస్వామ్య విధానాన్ని పోలినది. మరికొన్నింటి విధానం రష్యా సంప్రదాయాలకు దగ్గరగా నున్నది. ఐతే, ఈ తేడాలు నెహ్రూ, నాజర్, నుక్రుమా, ఉనూల పరస్పర సమ్మేళనపు నైజాలమీద ఎటువంటి ప్రభావం చూపించలేకపోతున్నాయి. కాని, యుగోస్లావియా, క్యూబాల పక్షంలో ఇది మేరుగా వుంది. యుగోస్లావియాని కమ్యూనిస్టు ప్రపంచంలోని రాజ్యంగానే పరిగణించాలి. ఆదే విధంగా క్యూబాని శ్రీ టిటోతో ప్రదర్శించిన ధోరణి కూడా స్పష్టపడుతున్నది. యుగోస్లావియా, క్యూబాలు రెండూ కూడా కమ్యూనిస్టు రాజ్యంపట్ల సంపూర్ణ భక్తి శ్రద్ధలను చూపిస్తూ, తాము స్వతంత్ర రాజ్యాలుగా వుండాలనుకుంటున్నాయి. అంటుకనే మూస్కోగాని పెకింగ్ కాని వాటిని తమ "కూటమి"గా భావించింది పరిగణించి, అవి కమ్యూనిస్టు రాజ్యాలపట్ల విముఖతను ప్రదర్శించలేవు. క్యూబా నాయకులు పూర్తిగా కమ్యూనిస్టు కూటమికి సంబంధించినవారిగానే పరిగణింపబడాల్సి వున్నా ఈ తటస్థ రాజ్యాలతో తాత్కాలికంగా ఏదో స్వప్రయోజనం కోరి గొంతు కలుపుతున్నది.

### తప్పనిసరి నిర్ణయాలేవి జరుగనేలేదు

సమావేశంలో ఆయా రాజ్యాల అభిప్రాయాలు; అధికశతులు, అవసరులు ఇత్యాదులు తెలిసినవే తప్ప విధిగా అనుసరించవల్సిన నిర్ణయాలు జరగలేదు.

"ప్రపంచశాంతి" అజెండాలో ప్రథమస్థానం తీసుకున్నప్పటికీ, ప్రాముఖ్యంమాత్రంపాశ్చాత్యవలసాధిపత్యాన్ని వ్యతిరేకించడానికే ఇవ్వబడింది.

వలసాధిపత్యంఅనేదిపాతచరిత్రఅయినందున ఒకవేళ ఏ వేవాఒకటి రెండువిధు దలపాంథాల్సినముక్కలుండిపోయినా వాటిని దృష్టిలోవుంచుకుని పెద్ద సమస్యలను విస్మరించడం మంచిదని కాదని శ్రీ నెహ్రూ పేర్కొన్నప్పటికి ప్రతినిధులు దీనినంతి ఇష్టంతో స్వీకరించనే లేదు.

ఐతే ఈ సమస్యనుంచి దూరంగ వదిలినకొద్దీ చేసే నిర్ణయాలు కూడా బలహీనంగానే వుంటాయి; అయితే, అభిప్రాయభేదాల ప్రభావం కూడా అంతిగావుండగు. అదీగాక యీ సమావేశం విధిగా అనుసరించాల్సిన నిర్ణయాలను తీసుకోడమే లేదుగదా!

### 'ఒప్పుకున్నవీ; ఒదిలేసినవీ:'

ఐతే అలా అన్నంతమాత్రంచేత సమావేశం కేవలం పాతకష్టాలనే పునరుచ్చరించిం దనడానికి వీలులేదు. ప్రపంచపెట్టబడిన సమస్యలను వాటిని ప్రచారం చేసేవిధోరణి గమనించదగింది గా వున్నది.

